క్లుప్తంగా

నేడు అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

కైకలూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) తెలిపారు. స్థానిక ఏఎంసీ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయి వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్, పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దైవ సమానులు. తండ్రికి తగ్గ తనయుడిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.

శాకంబరీ ఉత్సవాలు

గుడివాడరూరల్: మండలంలోని బిళ్లపాడు పంచాయతీ ఏరియాలో ఉన్న చిన ఎరుకపాడు గ్రామంలో శ్రీ అష్టలక్ష్మి అమ్మవారు దేవాలయంలోశాకంబరీఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీ బొప్పూడి సుబ్రహ్మణ్యం, నిర్వాహకులు డాక్టర్ సుగుణ, పాట్లూరి శ్రీనివాస్, వెంకటనాగ ఆదిలక్ష్మి, సూర్య ప్రకాశ రావు, శ్రీనివాసశర్మ, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ

గుడివాడ టౌన్: స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని శాకంబరేశ్వరీ దేవిగా అలంకరించి సారె బహూకరించారు. 102 రకాల ఆషాఢ పట్టి అమ్మవారికి సమర్పించారు. స్థానిక సత్యన్నారాయణపురం లోని వాసవీ వనితా విదర్భపురి అధ్యక్షురాలు జిల్లా సుధారాణి ఇంటి నుంచి ఊరేగింపుగా సారె బయలుదేరి ఆలయంలో సమర్పించారు. వాసవీ వనితా విదర్భపురి ప్రతినిధులు తాతా రజినీ కుమారి, పరిశె వాణిశ్రీ, నూకల జ్యోతి, కొత్తా జ్యోతి, విస్సంశెట్టి లక్ష్మీకుమారి, కటకం శ్రీ మహాలక్ష్మి, సామి జానకీరాణి, కొల్లిపర రాజేశ్వరి, తాతా పద్మావతి, ప్రముఖులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పామర్రు: ఆంధ్ర ప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 10, 11 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే 36 గంటల నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు పామర్రు ప్రాజెక్టు యూనియన్ కార్యదర్శి కె.ఉమారాణి కోరారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అధికారులకు ఈ మేరకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఆమెమాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్యక్రమం చేపట్టామన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు జి.నాగలక్ష్మి, బి.విజయలక్ష్మి, పి.పావని, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర ప్రసాద్ ఉన్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం జనార్ధనపురం గ్రామంలో పేకాడుతున్న నలుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ. పి.శిరీష శుక్రవారం తెలిపారు. జూదం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి రూ.1,800 సొమ్మును స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టుకు తరలించనున్నట్లు వివరించారు.

'అంగన్‌వాడీ' పోస్టులకు నోటిఫికేషన్

కై కలూరు: నియోజకవర్గం నాలుగు మండలాల్లో 12 అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కై కలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ఆనంద్ శుక్రవారం చెప్పారు. కైకలూరు మండలంలో సోమేశ్వరం (ఎస్సీ), పెదకొట్టాడ (ఓపెన్ కేటగిరి (ఓసీ), గోపవరం-1(ఓసీ), భుజబలపట్నం-1(బీసీ-సీ), కై కలూరు 13వ వార్డు (ఓసీ), కై కలూరు 16వ వార్డు (బీసీ-డీ), మండవల్లి మండలంలో మండవల్లి-2 (ఎస్సీ), ముదినేపల్లి మండలంలో అప్పారావుపేట (బీసీ-బీ), పెయ్యేరు-4 (ఓసీ), పెనుమిల్లి-2 (బీసీ-సీ), కలిదిండి మండలంలో కొండూరు-1 (బీసీ-డీ), మట్టగుంట-2 (బీసీ-ఏ) ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ నెల 15 లోగా కైకలూరు కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు.

ప్రకటన

ఏలూరు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు (II Additional J.F.M.C.Eluru)
O.S.No.362/2021

శ్రీ ముంగర వెంకటేశ్వరరావు --- వాది
మరియు
శ్రీ జయమంగళ నాగరాజు వగైరా -- ప్రతివాదులు
పై నెంబరు దావాను వాది ప్రాంశరీ నోటు బాకీ రాబట్టు కొనుటకు దాఖలు చేయగా దావాలో ప్రతివాదులు

1. శ్రీ జయమంగళ నాగరాజు, తండ్రి : శ్రీ ప్రభుదాసు
2. శ్రీ జయమంగళ వెంకయ్య, తండ్రి : శ్రీ ప్రభుదాసు
3. శ్రీ జయమంగళ సంతోష్, తండ్రి : శ్రీ ప్రభుదాసు
4. శ్రీమతి జయమంగళ పెద్దింట్లమ్మ, భర్త : శ్రీ ప్రభుదాసు
5. శ్రీమతి బలే లక్ష్మి, భర్త : శ్రీ సత్యనారాయణ
6. శ్రీమతి జల్లూరి ఈశ్వేరి, భర్త : శ్రీ వెంకటరమణ
7. శ్రీమతి బలే మరియమ్మ, భర్త : శ్రీ సూరిబాబు
8. శ్రీమతి బలే నాగమణి, భర్త : శ్రీ నాగరాజు
9. శ్రీ బలే నాగరాజు, తండ్రి : శ్రీ రెడ్డియ్య

పెనుమాకలంక, మండవల్లి మండలం, ప్రస్తుతం ఏలూరు జిల్లా వారికి దావా సమన్లు అమలు నిమిత్తం ది.04.08.2023వ తేదికి వాయిదా అయివున్నది. కాబట్టి పైన పేర్కొన్న ప్రతివాదులు వాయిదా తేదిని, పై కోర్టు వారి ఎదుట గం.10.30ని.లకు హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారిని ఎక్సుపార్టీగ చేసి దావా తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది.

ఏలూరు, తేది.06.07.2023 — ఎస్.వి.ఆర్.గాంధీ, వాది తరపున అడ్వకేట్

అర్హులు నష్టపోకూడదనే 'జగనన్న సురక్ష'

ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యేలు కైలే, డీఎన్నార్

కురుమద్దాలి(పామర్రు): అర్హులైన పేదలు ఒక్కరు కూడా సంక్షేమ పథకాలు నష్ట పోకూడదనే ఉద్దేశంతో జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహిస్తున్నట్లు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పథకాలు, సర్టిఫికెట్లకు సంబంధించిన సమస్యలు ఉంటే గుర్తించడానికి ప్రభుత్వం ప్రతి ఇంటికీ వెళ్లి సమగ్ర సర్వే నిర్వహిస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే ధృఢ సంకల్పంతో సీఎంజగన్ సారథ్యంలోని ప్రభుత్వం ముందుకు సాగుతున్నామన్నారు. 850 మందికి పలురకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఉయ్యూరు ఆర్డీవో విజయకుమార్, ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్‌ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, గ్రామ సర్పంచ్ గోట్రు విజయభారతి, ఎంపీటీసీలు వెంకటేశ్వరమ్మ, తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ , నాంచారరావు, పామర్రు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పార్టీనాయకులు బుజ్జి, సుబ్బారావు, రాంప్రసాద్, పకీర్, వెంకటేశ్వరరావు, మంగదొడ్డి శ్రీనివాస్‌రావు, రాజులపాటి శోభనాద్రి, బొమారెడ్డి అప్పిరెడ్డి, బుల్లిబాబు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పెనమకూరులో..

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలం పెనమకూరు సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలను అర్హత ఉండి పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సచివాలయ కన్వీనర్ నడకుదు రురాజేంద్ర, సర్పంచ్‌లు శర్మ, నందేటి గంగాభవానిలు, పంచాయతీ రాజ్ విభా గం జిల్లా అధ్యక్షుడు మోర్ల రామచంద్రరావు, ఎంపీటీసీ మధు, వైస్ ఎంపీపీ కళ్లం సాంబశివారెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, పాములు, పీఏసీఎస్ అధ్యక్షుడు బోలెం శ్రీనివాసరావు, తహసీల్దార్ కుసుమ కుమారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వేములమడ(మొవ్వ): మండలంలోని వేములమడ గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా



భుజబలపట్నంలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యే డీఎన్నార్

ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. 179 వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, గ్రామ ఎంపీటీసీ సమ్మెట ఆంజనేయులు, మొవ్వ పాలెం సర్పంచ్ శివపార్వతి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుధాప్రవీణ్, ప్రత్యేక అధికారి విజయ కుమార్, వైస్ సర్పంచ్ కాసాని మల్లేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షులు చలమలశెట్టి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

గుడివాడరూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పరిపాలన సాగిస్తున్నారని ముడా వైస్ చైర్మన్, మండల ప్రత్యేకాధికారి కంభంపాటి రాజ్యలక్ష్మి అన్నారు. మల్లాయపాలెం-2 గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. ఎంపీపీ గద్దే పుష్పరాణి మాట్లాడుతూ అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిరూపించారన్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, సచివాలయాల కన్వీనర్ కారే జోసెఫ్, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గద్దే రాము, మురాల నగేష్, నాగమణి, బాబి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమం పట్టణంలో శుక్రవారం కూడా కొనసాగింది. స్థానిక 6, 22 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. స్థానిక 22వ వార్డులో కైకాల సత్యన్నారాయణ కళామందిరంలో సమావేశం నిర్వహించి 591 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు మండలి హనుమంతరావు, ఎంపీ నారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, సింగిరెడ్డి గగారిన్ తదితరులు



కురుమద్దాలిలో ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పాల్గొన్నారు. 6వ వార్డులో 524 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వై.రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు చుండూరి శేఖర్, తోట శివాజి తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు విస్తృతంగా ప్రభుత్వ సేవలందిస్తున్నట్లు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని కానుకొల్లు సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. పథకాల అమలులో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదని సీఎంజగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ద్వారా న్యాయం చేస్తున్నారన్నారు. దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు, అమ్మ ఒడి చెక్కును అందజేశారు. జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, సర్పంచ్ నాగదాసి థామస్, మాజీ సర్పంచ్ పుట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు పుట్టి మీనాకుమారి, మాజీ ఎంపీపీ ముంగర గోపాలకృష్ణ, జిల్లా వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు పాల్గొన్నారు.

కైకలూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు సేవలు మరింత సులభతరమయ్యాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. భుజబలపట్నం సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఇరువురు శుక్రవారం పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు. ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, సర్పంచ్ గురజాల రామతులసి, ఎంపీటీసీ సభ్యుడు పెన్మత్స సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చేరుకువాడ బలరామరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, గురజాల వేణు, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్.శ్యామ్ సుందర్, నాయకులు వాసవి రవిరాజు, గురజాల చిన్న వేణు, తహసీల్దారు బి.మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగబాబు, పంచాయతీ కార్యదర్శి



కానుకొల్లులో అమ్మ ఒడి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



గుడివాడలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, తదితరులు

డి.లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం..

గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు, మండల పరిషత్, ఎంపీ లాండ్స్, 15వ ఆర్థిక సంఘం, పంచాయతీ నిధులు వెరసి రూ.32 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ప్రారంభించారు. సకాలంలో పనులు పూర్తి చేయడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులను అభినందించారు.

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెనుమల్లిలో జగనన్న సురక్ష గ్రామసభలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పాల్గొన్నారు. అధికారులు స్థానిక నేతలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎంపీటీసీ సభ్యుడు వీరమల్లి కొండలరావు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నేతలు సీలం రామకృష్ణ, షేక్ అల్లాభక్షు, గంటా కోటేశ్వరరావు, గూడపాటి వరప్రసాద్, ఎంపీడీవో పీ మల్లీశ్వరి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ కాలనీకి అన్ని వసతులు కల్పిస్తాం



కైకలూరు: వైఎస్సార్ కాలనీకి అన్ని మౌలిక వసతులు కల్పిస్తోన్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం రూ.25.65 లక్షల నిధులతో నిర్మించనున్న 6 సీసీ రోడ్ల పనులకు భూమి పూజ శుక్రవారం చేశారు. నాణ్యతా ప్రమాణాలతో రోడ్లు నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడివి కృష్ణ, సర్పంచ్ దానం నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, వార్డు సభ్యులు సమతం శ్రీను, పిచ్చికల జయసుధారాణి, పంచాయతీరాజ్ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈ సాధిక్ పాషా, స్థానిక నాయకులు తోట మహేష్, పిచ్చుకల రాము, వడ్లాని సుబ్బారావు, వలంటీర్లు పాల్గొన్నారు.

పెదమద్దాలి కార్యదర్శిగా వెంకటకృష్ణ

పామర్రు: మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామ కార్యదర్శిగా ఆర్.వెంకట కృష్ణ శుక్రవారం విధుల్లో చేరారు. గుడివాడ మండలం రామనపూడి గ్రామ కారదర్శిగా విధులు నిర్వహిస్తున్న వెంకట కృష్ణ బదిలీపై వచ్చి ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన కార్యదర్శి సస్పెండ్ కావడంతో ఇప్పటి వరకు ఇన్‌ఛార్జిగా సోమేశ్వరరావు విధులు నిర్వహిస్తున్నారని ఎంపీడీవో వై.రామకృష్ణ తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- మందపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

కాజ(మొవ్వ): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొవ్వ మండలం కాజ గ్రామంలోని మందపాలెంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ పార్టీ నాయకులు, అధికారులు, వలంటీర్లతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా సమకూరిన లబ్ధి వివరాలతో బ్రోచర్‌ని అందజేశారు. ప్రజా సమస్యలను అధికారులతో చర్చించి సత్వర పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీకే చెందుతుందన్నారు. కాలనీలో డ్రెయిన్ల సౌకర్యం కల్పించాలని, అంతర్గత




మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

రహదారులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, గ్రామ సర్పంచ్ కొడాలి భవాని, ఎంపీటీసీ పేకేటి వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, మర్రిరెడ్డి బాబ్జిరెడ్డి, నాయకులుపేకేటి సీతారామిరెడ్డి, వేల్పూరి వెంకయ్య, కొడాలి నాగరాజు, రాయవరపు రాజేష్, పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలు గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పశుగ్రాస వారోత్సవం

భూషణగుళ్ళ(పెదపారుపూడి): ప్రభుత్వం సబ్సిడీపై అందించిన పశు గ్రాసం ద్వారా పశుపోషకులు పాలదిగుబడులు అధికంగా సాధించవచ్చని యలమర్రు పశువర్ధకశాఖ ఏడీ నరసింహారావు అన్నారు. మండలంలోని భూషణగుళ్ళలో గ్రామంలో శుక్రవారం పశుగ్రాస వారోత్సవాలను నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ ప్రభుత్వం శుక్రవారం నుంచి 14వ తేదీ వరకు పశుగ్రాస వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం గడ్డి విత్తనాలను 75



శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తామని తెలిపారు. పాడి పశువులకు పచ్చి గడ్డి వేయటం ద్వారా అధిక పాలదిగుబడి వస్తుందన్నారు. పశువైద్యులు జయంత్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

ఎంపీపీ పెయ్యాల ఆదాం

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలంలో అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ఎంపీపీ పెయ్యాల ఆదాం అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జొన్నపాడు చానల్, నెహర్ కెనాల్ చానల్ తూడుతీసే పనులు స్పష్టంగా ఉండాలని గ్రామాల్లో వర్షాల కారణంగా మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రహదారుల అభివృద్ధికి రూ.11 కోట్లు నిధులు మంజూరయ్యాయని వీటితో తమిరిశ, లింగవరం మధ్య ఆధునిక విధానంలో రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. తహసీల్దార్ భవన్నారాయణ మాట్లాడుతూ నందివాడ మండలంలో జనార్ధనపురం, నూతులపాడు, పుట్టగుంట గ్రామాల నుంచి నేషనల్ హైవే ఏర్పాటు చేస్తున్నారని, భూసేకరణలో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెయ్యల ఆదాం

రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, జెడ్పీటీసీ కందుల దుర్గాకుమారి, వైస్ ఎంపీపీలు పూడి సుధాకరరావు, కె.జయరాజు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండపల్లి కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, ఇరిగేషన్, డ్రెయినేజీ, ఆర్అండ్‌బీ, ఎలక్ట్రికల్, ఆర్‌డబ్ల్యూఎస్, అంగన్‌వాడీ, వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఒడి చెక్కు అందజేత

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడలోని జెడ్పీ హైస్కూల్‌లో అమ్మ ఒడి చెక్కును ఎంపీపీ పెయ్యాల ఆదాం పంపిణీ చేశారు. మండలంలోని 2,723 మంది లబ్ధిదారులకు రూ.4 కోట్ల 8 లక్షల 45 వేలు చెక్కును విడుదల చేశామన్నారు. జెడ్పీటీసీ కందుల దుర్గాకుమారి, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, ఎంఈఓ-2 జి.డేవిడ్‌రాజు, ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

నేడు 100 పడకల ఆస్పత్రి భవనం ప్రారంభం



ముస్తాబైన ఆస్పత్రి భవనం

గుడివాడ టౌన్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రూ.10.28 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని శనివారం ప్రారంభించనున్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా భవనాన్ని ప్రజలకు అంకితం చేయనున్నారు. గతంలో నిర్మించిన ఆసుపత్రి భవనం శిథిలమవగా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. తాము అధికారంలోకి వస్తే 100 పడకల నూతన భవనాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) గుడివాడ నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ హామీ నిలుపుకుంటూ రెండున్నర సంవత్సరాల్లో భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమానికి బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తదితరులు పాల్గొననున్నారు.

కమ్యూనిస్టు నేతకు ఎమ్మెల్యే నివాళి

కాజ(మొవ్వ): ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి, ఉమ్మడి కృష్ణ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దగాని సంగీతరావు కుటుంబాన్ని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మొవ్వ మండలం కాజ గ్రామ పరిధిలోని ఎంఎంపల్లిలో సంగీతరావు గృహానికి వెళ్లి ఆయన భార్య దగాని బుజ్జి, కుమారుడు దగాని సుధాకర్, కుమార్తె నాగరాణిలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దగాని సంగీతరావు మరణంతో ఓ మంచి స్నేహితుడిని కోల్పోయానన్నారు. గ్రామ ఉప సర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కొడాలి భవాని, పార్టీ నాయకులు ప్రకాష్, శీనయ్య మాస్టరు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శివశంకర్



వెంట్రప్రగడ(పెదపారుపూడి): వైఎస్సార్ సీపీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ శివారు శివాపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ధూళిపూడి శివశంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయం తాడేపల్లిల్లో ఎంపీ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి వైఎస్సార్ టీఎఫ్ నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. శివశంకర్ ఎంపిక పట్ల మండలంలోని వైఎస్సార్ టీఎఫ్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన విజయసాయిరెడ్డికి, ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె.జాలిరెడ్డి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా వార్షికోత్సవం



కేక్ కట్ చేస్తున్న నారాయణ ప్రసాదు

గుడివాడ టౌన్: స్థానిక సిటీకేబుల్ 28వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిటీకేబుల్ ఎండీ నారాయణ ప్రసాదు కేక్ కట్ చేసి సిబ్బందికి అందజేశారు. గత 28 సంవత్సరాలుగా ప్రజలకు సమాచారం ఇవ్వడంలో తాము విజయం సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎండీ ఈడ్పుగంటి అర్జునరావు, సిటీ కేబుల్ ఆపరేటర్లు, కేబుల్ ఆపరేటర్లు, కెమేరా మెన్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు



బహుమతులు అందిస్తున్న దంపతులు

ముదినేపల్లి రూరల్: మండలంలోని కోమర్రు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి శుక్రవారం బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థి ఎస్ నాగేశ్వరరావు హైదరాబాదులో స్థిరపడ్డారు. ఇటీవల ప్రవేశపెట్టిన మనబడి రుణం తీర్చుకుందాంలో భాగంగా నాగేశ్వరరావు, ప్రవీణ దంపతులు విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు, ప్యాడ్స్ విద్యాసంబంధమైన పరికరాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాసరావు, వెంకటలక్ష్మీ, స్థానిక ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.